షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 5 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 9 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE :5 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 7 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## చిల్లర పంచాయితీలు ఆపండి

- ఏమైనా ఉంటే అంతర్గతంగా చర్చిద్దాం
- రచ్చకెక్కి పార్టీల ప్రతిష్టను దిగజార్చొద్దు
- చంద్రబాబు, పవన్ ల సమన్వయమే స్ఫూర్తి
- నెల్లిమర్ల కూటమి నేతలకు అధిష్టానం క్లాస్
- టీడీపీ, జనసేన నేతలకు అధిష్టానం క్లాస్
- రెండు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు నియోజకవర్గం నాయకులతో చర్చించి వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం

**వివాదాలు ఏమైనా ఉంటే పార్టీ అంతర్గత వేదికలపై పరిష్కరించుకోవాలని**



విజయవాడ

ఉమ్మడి విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు రెండు పార్టీల పెద్దలు దృష్టిసారించారు. దీంతో నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజును అమరావతికి పిలిపించారు. రెండు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు నియోజకవర్గం నాయకులతో చర్చించి వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన, టీడీపీ నేతలతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్, కేకే, చక్రవర్తి ఆధ్వర్యంలో రెండు గంటలసేపు చర్చించారు. నెల్లిమర్లలో మరోసారి - మిగతా3లో



## సిట్‌కు అదనపు సిబ్బంది

**సపోర్టింగ్ స్టాఫ్ అవసరం ఉంది**

**సీబీఐ అనుమతితో కేటాయింపు**

**టీటీడీ లడ్డూ విచారణలో కీలక పరిణామం**

విజయవాడ

తిరుమల లడ్డు వ్యవహారంపై త్వరలో విచారణ జరగనుంది. సీబీఐ నియమించిన బృందానికి సహాయపడేందుకు అదనంగా సిబ్బంది కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో సీబీఐ అనుమతి తీసుకుని మరి కొంతమంది పోలీస్ అధికారులను, సపోర్టింగ్ స్టాఫ్ ను నియమించే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే సీబీఐ, రాష్ట్ర ప్రభుత్వం తరపున విచారణ కోసం సీబీఐ డైరెక్టర్ ఐదుగురు అధికారులను నియమించారు. సీబీఐ హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేష్ ప్రభు, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజ్ - మిగతా3లో



## రాజ్యాంగంపై బీజేపీ నిరంతర దాడి చేస్తోంది

- జల్, జంగిల్, జమీన్ ఊడలాక్కుంటారు జాగ్రత్త
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ
- కొత్తగా అభివృద్ధి అనే పేరు తెరపైకి తెచ్చి గిరిజనుల భూములు, అడవులు, నీళ్ల వారికి కానీయకుండా ఊడలాక్కోవాలనే ఆలోచన చేస్తున్నారు.
- రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని తొలగించేందుకు తామ (కాంగ్రెస్) కట్టుబడి ఉంటాం

## ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి ప్రభుత్వం

- నీకు బుద్ధి జ్ఞానం ఉందా..
- జగన్‌పై మంత్రి అచ్చెన్న ఫైర్
- గత ఐదేళ్లలో ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిపై కేసులు పెట్టి జగన్ పైశాచిక ఆనందం పొందారు
- తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు లేదు
- తప్పు చేసిన వారు ఏ పార్టీ వారైనా చట్ట ప్రకారం చర్యలు చేపడుతున్నాం



శ్రీకాకుళం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప మంత్రి అచ్చెన్నాయుడు విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిపై కేసులు పెట్టి జగన్ పైశాచిక ఆనందం పొందారని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి ప్రభుత్వం నడుస్తోందని స్పష్టంచేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు లేదన్నారు. తప్పు చేసిన వారు ఏ పార్టీ వారైనా చట్ట ప్రకారం చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డికి బుద్ధి జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. బావ స్వేచ్ఛ అంటూ జగన్ వ్యక్తి హననానికి పాల్పడుతున్నారన్నారు. బావస్వేచ్ఛ ప్రకటన అంటూ ఆడవారిపై పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా పోస్టుల వలన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ - మిగతా3లో



## స్కూటర్ ఎంత ముఖ్యమో ఆమె పరిస్థితి చూస్తే అర్థమవుతోంది

- సీఎం చంద్రబాబు
- చోరీకి గురైన బైకులను రికవరీ చేసిన ఏలూరు పోలీసులు
- ఓ మహిళకు స్కూటర్ అప్పగింత
- తన స్కూటర్ ను చూసుకుని కన్నీటిపర్యంతమైన మహిళ
- తన హృదయం చలించిపోయిందన్న సీఎం చంద్రబాబు



## రేపటి నుంచి తీర్పులు ఇవ్వలేనన్నది వాస్తవం!

- వీడ్కోలు సందర్భంగా సీజేఐ చంద్రచూడ్
- ఘనంగా వీడ్కోలు పలికిన సుప్రీం ధర్మాసనం

వృత్తిపరంగా తాను సంతృప్తి చెందానన్న చంద్రచూడ్

- వృత్తిపరంగా సంతృప్తిగా ఉన్నానన్న సీజేఐ డీవై చంద్రచూడ్
- భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా



## బీజేపీకి ఊడిగం చేస్తున్న చంద్రబాబు, వైఎస్ జగన్

- అసెంబ్లీకి వెళ్లకపోతే పదవి ఎందుకు.. రాజీనామా చేయాలి
- జగన్‌పై షర్మిల ఫైర్
- అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి
- ఈ నెల 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- విపక్ష హోదా లేకుండా అసెంబ్లీకి వెళ్లి ఏం ఉపయోగం అన్న జగన్
- అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండడం ఎందుకున్న షర్మిల



## జగన్ ప్రభుత్వ అవినీతిపై విచారణ

- మంత్రి నారాయణ వార్నింగ్
- రబీ సీజన్‌లో 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని తీర్మానం
- జగన్ ప్రభుత్వంలో కాల్వల్లో సిల్టు తీయకుండా బిల్లులు చేసుకున్నారు
- డ్రోన్ కెమెరాలతో కాల్వలన్నీ చిత్రీకరించాలని అధికారులకు ఆదేశాలు

నెల్లూరు

జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణ చేపడుతామని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు జిల్లాలోని కలెక్టరేట్‌లో సాగునీటి సలహా బోర్డు సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , కావ్యా కృష్ణారెడ్డి, ప్రశాంతిరెడ్డి, కురుగుండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. - మిగతా3లో

# చిల్లర పంచాయితీలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

ఎటువంటి వివాదాలు సృష్టించవద్దని, చిన్న, చిన్న విషయాలపై రచ్చ చేయవద్దని సూచించారు. వివాదాలు ఏమైనా ఉంటే పార్టీ అంతర్గత వేదికలపై పరిష్కరించుకోవాలని రెండు పార్టీల నాయకులకు చెప్పారు. జనసే, టీడీపీ కలయిక దీర్ఘకాలం ఉంటుందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎంతో సమన్వయంతో ముందుకెళ్తున్న సమయంలో రెండు పార్టీల నాయకులు వివాదాలను సృష్టించడం సరికాదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు కలిసిమెలిసి పని చేసుకోవాలని పార్టీ పెద్దలు హితవు పలికారు. ఇకనుంచి ఎటువంటి వివాదాల జోలికి పోకుండా సమన్వయంతో పనిచేసుకుంటామని రెండు పార్టీల నాయకులు అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**వివాదం ఏమిటి..?**

ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యే టికెట్‌ను కర్రోతు బంగార్రాజు ఆశించారు. అయితే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కారణంగా నెల్లిమర్ల టికెట్ జనసేనకు కేటాయించారు. దీంతో టీడీపీ నాయకులు కొంత అసంతృప్తితో ఉన్నప్పటికీ కూటమి గెలుపు కోసం పనిచేశారు. ఫలితంగా భారీ మెజార్టీతో జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపొందారు. అయితే ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో టీడీపీ నాయకులు సూచించిన



ఉద్యోగులు ఒక్కరిని కూడా కోరుకున్న స్థానాలకు బదిలీ కాలేదు. ఈ విషయంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి తీరుపై టీడీపీ నాయకులు కొంత అసంతృప్తితో ఉన్నారు.

మరోవైపు ఉపాధి నిధులతో చేపట్టాల్సిన పనులను టీడీపీ నాయకులకు కాకుండా వైసీపీ మద్దతు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే కేటాయించారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనల నేపథ్యంలో అక్టోబర్ 30న నెల్లిమర్ల నగర పంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే, మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం రాష్ట్ర స్థాయిలో వైరల్ అయింది. ఆ తర్వాత టీడీపీ శ్రేణులు నెల్లిమర్లలో సమావేశమై అసంతృప్తి గళం వినిపించడంతో గొడవ తార స్థాయికి చేరింది. దీంతో ఇరు పార్టీల అగ్రనేతలూ రంగంలోకి దిగి నియోజకవర్గ నాయకులను అమరావతికి పిలిచి మాట్లాడటంతో వివాదం సద్దుమణిగినట్లు తెలుస్తోంది.

# సిట్‌కు అదనపు సిబ్బంది

-మొదటిపేజీ తరువాయి

డీఐజీ జెట్టి గోపీనాథ్, విశాఖ సీబీఐ ఎస్పీ మురళీ రంభ, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ సలహాదారుడు డాక్టర్ సత్య కుమార్ పండా లను సీబీఐ నియమించింది. ఈ బృందం సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో పని చేస్తుందని సీబీఐ పేర్కొంది. అయితే, సీబీఐ నియమించిన బృందానికి మరి కొంతమంది అధికారులు, ఇతర స్టాఫ్ కావాలని అధికారులు కోరారు. తిరుమల లడ్డూ అంటే తెలియని వారు ఉండరు. ఎన్నో రకాల ప్రసాదాలున్నప్పటికి భక్తులకు తిరుమల లడ్డూ అంటే ఎంతో ప్రత్యేకం. అయితే, ఈ లడ్డూ న్యాణతపై గత కొంతకాలంగా విమర్శలు వస్తునే ఉన్నాయి. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా తిరుమల లడ్డూ వివాదం దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వుతోపాటు అభ్యంతరకర పదార్థాలు ఉన్నాయంటూ ఓ లాబ్ రిపోర్టు వెలుగులోకి వచ్చింది. దీనిని నిర్థారించుకోవడానికి ఈ కంపెనీలు సరఫరా చేస్తున్న నెయ్యి శాంపిల్‌ను పరీక్షల నిమిత్తం గుజరాత్ లోని ల్యాబ్‌కు పంపారు. ఆ రిపోర్టులో తమిళనాడుకు చెందిన కంపెనీ అందిస్తున్న నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్లు తేలడంతో తమిళనాడుకు చెందిన సంస్థ నుంచి నెయ్యి సరఫరాను నిలిపివేశారు. అయితే, ఈ సంఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. ఈ విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణకు ఒక బృందాన్ని



ఏర్పాటు చేసింది. తిరుమల కల్తీ నెయ్యి వివాదం పరిశీలనకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ రంగంలోకి దిగింది. తిరుపతిలో సిట్ కోసం ప్రత్యేక కార్యలయం ఏర్పాటు చేశారు. ఇప్పటికే ల్యాబ్ రిపోర్ట్‌ని సీబీఐ అధికారులు పరిశీలించారు. త్వరలోనే క్షేత్ర స్థాయిలోకుడా సిట్ బృందం పరిశీలన చేయనుంది. ఇప్పటికే సిట్ అధికారులు పరిశీలించిన దర్యాప్తు నివేదికని సీబీఐ బృందం పరిశీలించే అవకాశం ఉంది. త్వరలోనే తిరుమలలోని ల్యాబ్, లడ్డు తయారీ పోటుని దర్యాప్తు బృందం పరిశీలించనుంది. టీటీడీకి నెయ్యి సప్లై చేసిన ఏఆర్ డైరీని కూడా సీబీఐ బృందం పరిశీలించే అవకాశం కనిపిస్తుంది. విచారణను స్వయంగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షించనున్నారు..

# టీడీపీ ఆపరేషన్ గుడివాడ

**విజయవాడ :** గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైంది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ స్వస్థలమైన ఆ సెగ్మెంట్‌పై తిరిగి పట్టు సాధించిన టీడీపీ దాన్ని మరింత బిగించేందుకు సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. 1983లో ఎన్టీఆర్ గుడివాడ నుంచి గెలిచిన నాటి నుంచి మధ్యలో ఒక్క 1989 ఎన్నికలు మినహా 2009 వరకు అక్కడ టీడీపీ జెండానే ఎగురుతూ వచ్చింది. 2004 లో తొలిసారి టీడీపీ టికెట్ మీద ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని 2009లో రెండోసారి కూడా తెలుగుదేశం ఎమ్మెల్యే గానే అసెంబ్లీలో అడుగుపెట్టారు. తర్వాత పార్టీ మారి టీడీపీ రెబల్ అవతారమెత్తారు. వైసీపీలో చేరి 2014, 2019 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున వరుసగా గెలిచిన కొడాలి నాని.. గుడివాడ నాని అనిపించుకున్నారు. గుడివాడలో కొడాలి నాని తనదైన శైలిలో ముందుకు వెళ్లడం.. అంతే కాకుండా చంద్రబాబు, లోకేష్ టార్గెట్‌గా ప్రయోగించిన బూతుపురాణం టీడీపీ అధిష్టానానికి మింగుడుపడని వ్యవహారంగా మారింది. కొడాలి నాని అటు చంద్రబాబు, లోకేశ్‌లతో పాటు పవన్‌కళ్యాణ్‌లను వ్యక్తిగతం దూషిస్తూ, ప్రదర్శించిన దూకుడుతో తెలుగుదేశం పెద్దలు కూడా గుడివాడను సీరియస్‌గా తీసుకున్నారు. అక్కడ కొడాలిని ఓడించటం సాధ్యం కాదన్న పరిస్థితిని మార్చేసి ఆయన్ని ఓడించడం ద్వారా ఫస్ట్ టాస్క్ పూర్తి చేశారు. అయితే ఇక్కడితో ముగిసి పోలేదని తదుపరి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లుగా తెలుస్తోంది. కొడాలి నానిని ఓడించడం కోసం కళ్ళు కాయల కాసేలా ఎదురుచూసి గత ఎన్నికల్లో ఆ లక్ష్యాన్ని సాధించింది టీడీపీ.. ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్నారై వెనిగండ్ల రాము అండ్ టీం రెండేళ్ల పాటు చేసిన గ్రౌండ్ వర్క్‌తో పాటు వైసీపీ వ్యతిరేకత కూడా టీడీపీకి కలిసి వచ్చింది. కొడాలి నాని ఓడిపోవడంతో ప్రస్తుతం గుడివాడ వైసీపీ క్యాడర్ కూడా సైలెంట్ అయింది. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటికీ అప్పుడు వైసీపీ నుంచి గెలిచిన కొడాలి నాని వర్గం దూకుడుగానే వ్యవహరించింది. ఇప్పుడా పరిస్థితి గుడివాడలో కనపడటం లేదు. కొడాలి నాని కూడా గుడివాడలో ఎక్కువగా అందుబాటులో ఉండకపోవడంతో ఆయన వర్గంతో పాటు వైసీపీ క్యాడర్ డైలామాలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా వ్యవహరించిన నియోజకవర్గ, మండల స్థాయి నేతలు టీడీపీ బాట పడుతున్నారు. ఆ క్రమంలో టీడీపీ నాయకత్వం కూడా గుడివాడలో వైసీపీని పూర్తిగా ఖాళీ చేయించడానికి ప్లాన్ చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. అందుకు గుడివాడ మున్సిపల్ ఎన్నికలు ముహూర్తంగా నిర్ణయించుకున్నట్లు లోకల్ గా పెద్ద చర్చ నడుస్తుంది. గతంలో అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగినా కొన్ని న్యాయపరమైన చిక్కుల కారణంగా గుడివాడలో జరగలేదు. దీంతో రెండు లేదా మూడు నెలల్లో గుడివాడ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించే అవకాశముందంటున్నారు. ఆ ఎన్నికల్లోవైసీపీ తరఫున ఎవరు పోటీ చేయకుండా నోటిఫికేషన్ సమయానికి అంతా టీడీపీలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా మున్సిపల్ ఎన్నికలు కొడాలి నాని పర్యవేక్షణలో జరగగా ఈసారి ఆయన ఎంతవరకు యాక్టివ్ పార్ట్ తీసుకుంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ మళ్లీ ఆయన క్రియాశీలకంగా మారాలనుకున్నా.. వైసీపీని పూర్తిగా ఖాళీ చేయిస్తే ఆయనేమీ చేయలేరన్నది టీడీపీ స్కెచ్‌గా కనిపిస్తుంది. 20 ఏళ్ల తర్వాత కొడాలి నాని గుడివాడలో ఓడిపోవడంతో ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా పట్టు బిగించాలని టీడీపీ పక్కా స్కెచ్ గీస్తుందంటున్నారు. మరి గుడివాడలో కొడాలి నాని పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉంటుందో చూడాలి.

# మరాఠ ప్రచారానికి పవన్ కళ్యాణ్

**విజయవాడ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు జాతీయ పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్డీయే మిత్రులను రంగంలోకి దించాలని ఆలోచన చేస్తోంది బీజేపీ. దీంతో కొంతైనా గట్టెక్కవచ్చని ఆలోచన చేస్తోంది బీజేపీ. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువు ఉండరు. ఎప్పుడు.. ఎవరు.. ఎటువైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి. దేశంలో ప్రధాన రాజకీయ పార్టీల చూపంతా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై పడ్డాయి. శివసేన, ఎన్సీపీని చీల్చిన బీజేపీ, కొన్నాళ్లు మహారాష్ట్రను తెర వెనుక నుంచి రూలింగ్ చేసింది. ఈ విషయాన్ని రాజకీయ నేతలు ఓపెన్‌గా చెబుతున్నారు. ఈ పీఠాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని ఆలోచన చేస్తున్నారు కమలనాథులు. బుధవారం ఢిల్లీ వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. కేంద్ర మంత్రి అమిత్ షా దాదాపు గంటకు



పైగా సమావేశమయ్యారు. ఇద్దరి మధ్య మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించే ప్రధాన చర్చ జరిగిందని ఢిల్లీ పొలిటికల్ సమాచారం. మహారాష్ట్రలో తెలుగు ప్రజలు దాదాపు 40 నియోజకవర్గాల్లో ప్రభావితం చూపుతారట. ఈ క్రమంలో కూటమి నేతలు ప్రచారం చేస్తే బాగుంటుందని అమిత్ షా సూచన చేశారట. అందుకు పవన్ సానుకూలం గా స్పందించినట్టు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్‌తోపాటు టీడీపీ నేతలు ఎవరైనా హాజరవుతారా? లేదా? అన్నది చూడాలి. సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో బీజేపీ తరఫున మంత్రి నారా లోకేష్ ప్రచారం చేశారు. ఇప్పుడు ఆయన చేసే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ నుంచి స్టార్ క్యాంపెయినర్ సీఎం రేవంత్‌రెడ్డి రేపో మాపో ప్రచారంలోకి దిగబోతున్నారు. ముఖ్యంగా తెలుగు ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో రోడ్ షో, సభలకు హాజరుకావచ్చని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ లెక్కన మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ డిప్యూటీ సీఎం పవన్ అన్నట్లుగా ప్రచారం సాగవచ్చని అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.

## ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి ప్రభుత్వం నడుస్తోంది

-మొదటిపేజీ తరువాయి



బాధపడ్డారన్నారు. "జన్మనిచ్చిన తల్లి, చెల్లిపై కూడా తప్పుడు పోస్టులు పెట్టిన జగన్ మనిషేనా? ఆడవారిని ఏడిపిస్తే చూస్తూ ఊరుకోం, ఖబర్దార్ జగన్!" అంటూ హెచ్చరించారు. ఈ రోజు నుంచి ఎవరైనా మహిళలపై వ్యక్తి హననానికి పాల్పడితే సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. అధికారంలో ఉన్న లేకపోయినా తాము ప్రజా సమస్యలపై స్పందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు.

**జగన్ ఎందుకు నోరు మెదరు: పార్థసారథి**

అప్రజాస్వామిక ప్రభుత్వం నడిపిన వాడు ప్రజాస్వామ్య విలువలు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. తల్లీ, చెల్లిని నీచంగా విమర్శించినా ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలని జగన్ చెప్తున్నారా అంటూ మండిపడ్డారు. మహిళల్ని అసభ్యంగా కించపరిచే వారిని సమర్థించి మద్దతిస్తానని జగన్ చెప్తున్నారా అని నిలదీవారు. సొంత తల్లీ చెల్లిపై వచ్చే విమర్శల్ని కూడా జగన్ ఎందుకు నోరు మెదపట్లేదని అడిగారు. కూటమి ప్రభుత్వంలో ఏ అధికారికి సప్తసముద్రాల అవతల దాక్కోవాల్సిన పరిస్థితి రాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తాననుకోవటం జగన్ అవివేకమన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకుని జగన్ సాగించిన అరాచకం దేశమంతా చూసిందన్నారు. ప్రతిపక్షాలను హింసించటానికే జగన్ సీఐడీని వాడుకున్నారని ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీని క్రూరంగా హింసించడం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. తప్పు చేసిన నేతల్ని మందలించక పోగా సమర్థించడం జగన్ కే చెల్లింది అంటూ మంత్రి పార్థసారథి వ్యాఖ్యలు చేశారు.

## జగన్ ప్రభుత్వ అవినీతిపై విచారణ..

-మొదటిపేజీ తరువాయి

రబీ సీజన్‌లో 8లక్షల ఎకరాలకు సాగునీరు

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రబీ సీజన్‌లో 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. సోమశిల నుంచి 55.100 టీఎంసీల నీటిని 5.51లక్షల ఎకరాలకు, కండలేరు నుంచి 22.600 టీఎంసీలతో 2.26లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి 140 టీఎంసీల నీటిని ఇవ్వవచ్చుని... మొత్తం 8 లక్షల ఎకరాలకు పైగా నీరందిస్తామని మంత్రి నారాయణ వివరించారు.

జగన్ ప్రభుత్వంలో కాల్వల్లో సిల్టు తీయకుండా బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. డ్రోన్ కెమెరాలతో కాల్వలన్నీ చిత్రీకరించాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కాల్వలను వైసీపీ ప్రభుత్వంలో ఆక్రమించారని. బుడమేరు వరదలకు కారణం ఆక్రమణలేనని స్పష్టం చేశారు. సీఎం ఆపరేషన్ బుడమేరు ప్రారంభించాలని ఆదేశాలిచ్చారని మంత్రి నారాయణ అన్నారు.

## స్కూటర్ ఎంత ముఖ్యమో ఆమె పరిస్థితి చూస్తే అర్థమవుతోంది



ఏలూరు పోలీసులు చోరీకి గురైన బైకులను రికవరీ చేసి, వాటిని సొంతదారులకు అప్పగించారు. గడచిన 3 నెలల కాలంలో దాదాపు 250కి పైగా బైకులను యజమానుల చెంతకు చేర్చారు. ఓ మహిళకు చెందిన స్కూటర్ ను కూడా పోలీసులు రికవరీ చేసి, ఆమెకు అప్పగించారు. ఆ మహిళ తన స్కూటర్ ను చూసి కన్నీటిపర్యంతమైంది. తీవ్ర భావోద్వేగాలతో తన స్కూటర్ ను తడిమిచూసుకుంది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తన బిడ్డను ప్రతి రోజూ ఆ స్కూటర్ పైనే ఆసుపత్రికి తీసుకెళ్లేది. ఆ విధంగా ఆ స్కూటర్ ఆమె కుటుంబానికి ఎంతో అవసరం అని ఏపీ పోలీసులు వీడియో పోస్టు చేశారు. ఈ వీడియోపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆ తల్లికి ఆ స్కూటర్ ఎంత అవసరమో తెలిశాక తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. "తలసేమియా జబ్బుతో బాధపడే తన కుమార్తెను ప్రతి రోజూ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉపయోగపడే ఆ స్కూటర్ చోరీకి గురికావడంతో నీలి అలివేణి అనే ఆ మహిళ తీవ్ర వేదనకు గురైంది. పోలీసులు రికవరీ చేసిన తన స్కూటర్ ను చూశాక మహిళ ప్రదర్శించిన భావోద్వేగాలను చూస్తే, ఆ స్కూటర్ ఆమెకు ఎంత ముఖ్యమైనదో అర్థమవుతోంది. ఇలాంటి అవసరాల కోసం, ఉపాధి కోసం ఉపయోగపడే బైకులు, స్కూటర్లు చోరీకి గురైనప్పుడు ఆయా కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. అయితే, గత మూడు నెలల్లో పోలీసులు 251 ద్విచక్రవాహనాలను రికవరీ చేసి, 25 మందిని అరెస్ట్ చేశారు. పోలీసులు లేటెస్ట్ టెక్నాలజీని వినియోగించి, ఇలాంటి కేసులను విజయవంతంగా ఛేదిస్తున్నారు. తద్వారా బాధిత కుటుంబాలకు ఊరట కలిగిస్తున్నారు. ఈ సందర్భంగా నేను ఏలూరు పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## బీజేపీకి ఊడిగం చేస్తున్న చంద్రబాబు, వైఎస్ జగన్



**అమరావతి :** ఏపీలోని కూటమి ప్రభుత్వ నాయకుడు చంద్రబాబు, వైసీపీ నాయకుడు వైఎస్ జగన్ ఇద్దరూ కేంద్రంలోని బీజేపీకి ఊడిగం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ స్వార్థం కోసమే ఇద్దరు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని ఆరోపించారు.

ఏపీకి కేంద్రం ఎలాంటి సహాయం చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ తరహాలోనే ఏపీలో కూడా కులగణన చేసి బీసీ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీలిచ్చిన చంద్రబాబు ఒక చేత్తో ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తూనే మరో చేత విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లనివారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అది జగన్ అయినా, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలైనా... అసెంబ్లీకి వెళ్లే ఆలోచన లేనప్పుడు పదవుల నుంచి తప్పుకోవాలని సూచించారు.

ఏపీకి బీజేపీ ఇచ్చేది గుండు సున్నా అని వైఎస్ షర్మిల అన్నారు. అయినా చంద్రబాబు పొత్తు పెట్టుకోవడం దారుణమని విమర్శించారు. బీజేపీకి చంద్రబాబు, జగన్ ఊడిగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జగన్‌పై విరుచుకుపడ్డారు. అసెంబ్లీకి పోనివాళ్లు ఎవరైనా రాజీనామా చేయాలని షర్మిల సూచించారు. జగన్ అయినా, వైసీపీ ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవులు ఎందుకు అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లకుంటే జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నెల 11వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో తాము అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైఎస్ జగన్ ఇటీవల మీడియాతో తెలిపారు. ప్రతిపక్ష నాయకుడికి మైక్ ఇస్తేనే ప్రజా సమ్యలను అసెంబ్లీలో ప్రస్తావించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం.. వైసీపీకి మైక్ ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. అటువంటప్పుడు సమావేశాలకు హాజరవ్వడం వల్ల ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. అందుకే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని స్పష్టం చేశారు.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 09.11.24
శనివారం



# కసాయి కూతురు

## కన్నతల్లిని బస్టాండులో వదిలి వెళ్లిన కన్న కూతురు

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)
కంభం బస్టాండ్ సమీపంలోని యశస్విని హాస్పిటల్ ఎదురుగా ఒక వృద్ధురాలు గత కొన్ని రోజులుగా ఇక్కడే ఉంది. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం ఆమెది అర్ధవీడు మండలం యాచవరం గ్రామం అని తెలుపుతున్నది. తనకు తన (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 7.77 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తాం

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

### నెల్లూరు కలెక్టరేట్‌లో సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పాల్గొన్న

### మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)
జిల్లాలో ఉన్న సాగునీటి కాలువలను బాగు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలకు మరమ్మత్తులు , డిసిల్టేషన్ చేయించాలని సమావేశంలో పలువురు రైతు నాయకులు కోరారని అన్నారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువలు అన్ని బాగు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదని, బిల్లులు మాత్రం చేసుకున్నారని మంత్రి అన్నారు. కాలువలు బాగుచేత పనులకు మరమ్మత్తుల కోసం టెండర్లు ఈనెల 18 కి పూర్తవుతాయని తరువాత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు .రైతు సంఘాల నాయకులు, అధికారులు కాలువల పనులు సక్రమంగా జరిగే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఖజానా పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగుపడుతుందని, ముఖ్యమంత్రితో చర్చించి నిధులు తీసుకొస్తామన్నారు. ఆక్రమణకు గురైన కాలువలను ఆక్రమణ తొలగించి వెడల్పు చేస్తామన్నారు. ఆపరేషన్ బుడమేరు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఇరిగేషన్ మున్సిపల్ రెవిన్యూ అధికారులతో ఈ ఆపరేషన్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆక్రమణ తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ కూడా చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన సమీక్షలో కాలువల పనులు చేపట్టిన తరువాత డ్రోన్స్ ద్వారా వీడియో తీయించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ మేరకు జిల్లాలో చేపట్టిన కాలువలు బాగుచేత పనులను వీడియో తీయించాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పై దృష్టి పెడతామన్నారు. కావలి, ఉదయగిరి కాలువలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతాంగానికి నీరు అందే విధంగా చూస్తామన్నారు. ఒక్క చుక్క సాగునీరు వృథా కాకుండా రైతులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తో నీటిని వినియోగించు కోవాలన్నారు. ప్రస్తుతం సోమశిలలో 69 టీఎంసీలు, కండలేరులో 50 టీఎంసీలు నీరు అందుబాటులో ఉందని, సోమశిల ద్వారా 5 లక్షల 51 వేల ఎకరాలు, కండలేరు ద్వారా 2.26 లక్షల ఎకరాలు మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి పేర్కొన్నారు.







# ప్రజల సౌకర్యార్థం కోసమే ఆక్రమణల తొలగింపు

### తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 8)
ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలో తమ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం, ప్రజలకు సమస్యలు లేకుండా చూసేందుకే ఎంక్రొచ్మెంట్, చేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అందరి అక్రమ కట్టడాలు తొలగించాం. చట్టం ముందు అందరూ సమానమే . ఈ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా అధికారుల చర్యలు తీసుకుంటారని ఎవరిని ఉపేక్షించే లేదని అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటులో భాగంగా విశాలమైన రోడ్లు విశాలమైన భవనాలతో రహదారులు ఉండాలని ఉద్దేశంతో ఈ చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. నిష్పక్షపాతంగా అందరి ఆక్రమణలు అధికారులు తొలగించారు. మున్సిపాలిటీ పరిధిలోని కోట్ల రూపాయలతో ఇంటింటికి సాగర్ వాటర్ సరఫరా చేసేలా త్వరలో టెండర్లు వేస్తామన్నారు. దూపాడు సాగర్ కెనాల్ నుండి మంచినీటి సరఫరాకు సెకండ్ పైప్ లైన్ కు (తరువాయి 4లో...)

# కేసులకు భయపడే ప్రసక్తే లేదు

### హామీలు అమలు చేయాలని కోరితే అరెస్టులు చేసి హింసిస్తారా?

### యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపాటు

### వైఎస్సార్ సీపీ శ్రేణులకు అండగా ఉంటామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 8)
ప్రభుత్వంలో అంతులేని ఆరాచకాలతో రాష్ట్రం అరాచక ఆంధ్రప్రదేశ్ దిశగా వెళ్తంది. కూటమి ప్రభుత్వ హామీలపై వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే పోలీసులు అరెస్టులు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు.డీజీపీ, సీఎస్లు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి.లేని పక్షంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారు'అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్సులు అమలు చేయకపోవడం పార్టీకే సిగ్గుచేటని గుర్తు చేశారు.అధికారులు అధికారం శాశ్వకాదు, అధికార పార్టీకి తొత్తులుగా మారొద్దని హితవు పలికారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ముందుగా 41 ఏ కింద నోటీసులు వచ్చి వివరణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు.కానీ ఈ ప్రభుత్వం కోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తోందన్నారు. ఎన్నికల ముందు కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పి నేడు ప్రజ లపై రూ.17 వేల కోట్ల భారం వేస్తున్నారని, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోందని,మద్యం ఏరులై పారిస్తున్నారని. రేషన్ బియ్యం దందా ఎక్కువ





సాగుతుందని ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారన్నారు. ఈ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, ఎంతవరకైె నా వెళ్తామని ఆయన హెచ్చరించారు. పార్టీ శ్రేణు లకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ అండగా ఉంటారన్నారు. ఎక్కడైనా ఆక్రమ కేసులు నమోదు చేస్తే ధైర్యంగా పోలీసు స్టేషన్కు వెళ్లి నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

**అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న అధికారులు**

నియోజకవర్గంలో అక్రమంగా జరుగుతున మట్టి, మైనింగ్ అక్రమ రేషన్ బియ్యం రవాణాను, మద్యం బెల్ట్ షాపులను వెంటనే నివారించాలని కోరారు.సర్పంచుల ప్రమేయం లేకుండా గ్రామసభలు నిర్వహించి ఎన్ ఆర్ జే సీ పనులను టిడిపి నేతలు ఇష్టం వచ్చిన వారికి కేటాయించడం బిల్లులు చేసుకోవటం ఇది మంచి పద్ధతి కాదని మండిపడ్డారు.సర్పంచులకు సంబంధం లేకుండా (తరువాయి 4లో...)

# కేసులకు భయపడే ప్రసక్తే లేదు

పల్లె పండగ పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో తెలుగుదేశం పార్టీ నాయకులు హిస్టారితిగా ఆడిందే ఆటగా, పాడిందే పాటగా ఇష్టం వచ్చిన చోట శిలాపాలకాలు వేసుకోవటం మంచిది కాదు. స్థానికంగా ఎన్నుకున్న సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ ఎమ్మెల్యే కు కూడా చెప్పకుండా ఇష్టం వచ్చిన రీతిలో నాసిరకము పనులు చేయటం మంచిది కాదని మండిపడ్డారు.

**పూర్తయిన వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి మూడేళ్ల సమయమా..**

సోమవారం నిర్వహించిన డీఆర్సీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి వెలిగొండ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పడంపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. ప్రాజెక్టులో ఏ మిగులు పనులు ఉన్నాయో చెప్పాలని ప్రాజెక్టు ఎస్ఈని ప్రశ్నించారు. టన్నెల్లో మట్టి తీసేందుకు, మిగిలిన చిన్న లైనింగ్ పనులు చేసేందుకు మూడేళ్ల సమయం ఏంటన్ని నిలధీశారు. సుంకేసుల, గుండంచర్ల, కలనూతల గ్రామాలకు సంబంధించి ఆర్ అండ్ ఆర్. ప్యాకేజీ ఇచ్చి గ్రామాలను ఖాళీ చేయించాలని, అదేవిధంగా మైనర్ పనులను మరో రూ.350 కోట్లు కేటాయిస్తే నెల నుంచి రెండు నెలల్లో ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయవచ్చు న్నారు. త్రిపురాంతకం నుంచి వైపాలెం రోడ్డుకు సంబంధించి. కాంట్రాక్టర్ కొంత బిల్లులు తీసుకొని కూడా పనులు ప్రారం, బిండలేదని సమావేశంలో తెలిపారు. పుల్లలచెరువు. వైపాలెం రోడ్డును ప్రాధాన్యత రోడ్లలో ఉంచాలన్నారు. అదేవిధంగా వైపాలెం -దోర్నాల రోడ్డు పూర్తి నాణ్యత లోపం ఉందని ఇన్చార్ట్ మంత్రి కూడా కూడా ఎస్ఈని మందలించి ఆ రోడ్డుకు సంబందించి ఏసీబీ, విజిలెన్స్ ద్వారా విచారణ వేయించాలని ఎస్ఈకి సూచించారు. ఎర్రగొండపాలెం సిఐ అధికార పార్టీ కి కుమ్ము కాయటం ఇది సబు కాదని హితవు పలికారు. టిడిపి నాయకులకు కాపాడడమే మీ బాధ్యత లేక ప్రజలందరినీ కాపాడడం మీ బాధ్యతో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు. టిడిపి నాయకులు ఎవరు ఏదో జోల్లుకుతులు చెప్పారని నాపై కేసు నమోదు చేసి ఎఫ్ఆర్ ఐ కట్టడం ఇది మంచిది కాదని తెలిపారు. కేసులు పెట్టి అనగతొక్కటం ప్రభుత్వం నుంచి బాగుంటుందేమో గాని ప్రజలు దీనిని హర్షించడం అనేది గుర్తుంచుకోవాలి, పిక్చర్ వీడియో ఎవరైతే పోస్టులు పెడుతున్నారో వారందరినీ కట్టడి చేయాల్సిన బాధ్యత మీపై ఉన్నది. ఒకవైపు పని చేయడం మంచి పద్ధతి కాదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జడ్పిటిసి భాస్కర్, మాజీ ఎంపీపీ బాల గురవయ్య, మండల నాయకులు జిబుల్లా, సేనా రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం కోసమే ఆక్రమణల తొలగింపు



ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పట్టణంలో శానిటేషన్ పై దృష్టి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మెడికల్ కాలేజీ పని ఆగిపోయిందని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారని పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తయ్యేలా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి సీనియర్ నాయకులు మాదుగుల వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పక్కలగడ్డ మల్లికార్జున, కౌన్సిలర్ నల్గొండయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కసాయి కూతురు

కూతురు తీసుకు వచ్చి కంభం బస్టాండులో వదిలి వెళ్ళిపోయింది అని ఆ తల్లి చెబుతుంది. ఆమె నడవలేని స్థితిలో ఉంది. కన్నతల్లిని ఈ విధంగా రోడ్డు మీద వదిలేసి వెళ్లిన కన్న కూతురికి బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈ వయసులో పిల్లలు తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలి గాని ఇలా మానవత్వం, జాలి లేకుండా రోడ్డుపై వదిలివేయడం దారుణమని ఈ తల్లిని చూస్తుంటే మనసు చలించి పోతుందని తల్లిదండ్రులను ఇలా రోడ్లపై వదిలేసి వెళ్లే వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పోలీస్ వారు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వ్యాఖ్యలకు నిరసన

## ఒంగోలు బార్ అసోసియేషన్ విధులు బహిష్కరించి, న్యాయవాదుల బైక్ ర్యాలీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించిన జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా ఒంగోలు బార్ అసోసియేషన్ విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిశెట్టి మోహన్ దాస్, ఏల్చూరి సురేంద్రలు తెలిపారు. ఒంగోలు నగరంలోని జిల్లా కోర్టు ఆవరణ నుండి కలెక్టరేట్ వరకు న్యాయవాదులు బైకు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ కోర్టుకు వెళ్లిన న్యాయవాదులకు కొన్ని సంఘటనలు ఎదురయ్యాయని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా గౌరవించకుండా జాయింట్ కలెక్టర్ అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా జాయింట్ కలెక్టర్ కోర్టును పూర్తిగా బహిష్కరిస్తున్నామని ,జిల్లా కలెక్టర్ కోర్టును నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వ్యాఖ్యలపై బార్ అసోసియేషన్ నుండి చీఫ్ సెక్రటరీకి ముఖ్యమంత్రి,న్యాయశాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు తెలియజేశారు. అనంతరం ప్రకాశం భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ప్రతాప్, షేక్ కరీముల్లా, బొద్దులూరి ఆంజనేయులు, చంద్ర, బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 8)**

కొండపి నియోజకవర్గానికి చెందిన పలువురికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. శుక్రవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి వీటిని అందజేశారు. పొన్నలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన కర్నాటి చిన్న వెంకటరెడ్డికి రూ. 72,709, ముప్పిపాలెంకి చెందిన ఎనుముల బాలయ్యకు రూ. 45,000, జరుగుమల్లి మండలం నరసింహగోలుకు చెందిన పావురి బ్రహ్మయ్యకు రూ. 2,24,100 చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.





# పూరిల్లు దగ్ధం రెండు లక్షల ఆస్తి నష్టం



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 8)**

మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన పిడికిటి పెద్ద వీరయ్య అనే నిరుపేద కుటుంబం గత కొన్నేళ్ళుగా ఆ గ్రామంలో నివాసం ఉంటున్నారు. కాగా శుక్రవారం వారి పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి ఆహుతైంది. దీంతో ఇంట్లో ఉన్న వంట సామాను, నిత్యావసర సరుకులు, బట్టలు కాలిపోయాయి. వాటితో పాటు కొద్ది రోజుల క్రితం గేదెలు కొనడానికని అప్పుచేసి డబ్బు తెచ్చిఇంట్లో ఉంచగా అవికూడా రూ.2లక్షల నగదు కాలిపోయాయినట్లు బాధితులు తెలిపారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతూ లబో దిబోమంటున్నారు.

# కనిగిరి శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిడ్స్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 8)**

కనిగిరి పట్టణంలోని సుభాష్ రోడ్ నందు గల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు నాసాకిట్స్ శుక్రవారం అందజేశారు. శ్రీ చైతన్య స్కూల్లోని విద్యార్థులను, పాఠశాల ఆవరణ జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం బాలాజీ , శ్రీనివాస్ అధ్యక్ష వహించారు, విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరు హైస్కూల్ స్థాయిలో నే శాస్త్రీయ దృపక్కదాన్ని అన్ని రంగాలలో మన దేశానికి అత్యుత్తమైన పేరు తీసుకురావాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం అంజయ్య, ఆరే అనిల్ కుమార్, కోఆర్డినేట్ వీరాంజనేయులు, దీమ్ రవికుమార్, శీను, ఏవో వెంకటేశ్వర్లు, మునీర్, నాస ఇంచార్జ సింగయ్య , తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాసాకి సెలెక్ట్ అయిన విద్యార్థులు ఎంతో సంతోషించారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

## శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన శ్రీవారి ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# లారీ పై నుంచి జారి కిందపడి క్లీనర్ మృతి





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)**

కంభంలోని కందులాపురం సెంటర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున విషాదం చోటు చేసుకుంది. ఉల్లిపాయల లోడుతో మైదుకూరు నుండి కలకత్తా వెళ్తున్న లారీ పై నుంచి జారీ కిందపడి జమాల్ (47) అనే క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఉల్లిపాయలు లోడుతో వెళుతూ ఉండగా కంభం పట్టణానికి వచ్చేసరికి వర్షం ఎక్కువగా పడుతూ ఉండడంతో లారీ పక్కకు ఆపి లోడ్ తడవకుండా ఉండేందుకు పట్ట కట్టడానికి పైకి ఎక్కి పట్ట కడుతూ జారీ కింద పడి మృతి చెందినట్లు కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యం

## విజిబుల్ పోలీసింగ్ చేస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా సంచరించే, నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశాలలో 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు గురించి అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేలా, ప్రజల్లో పోలీసు వ్యవస్థ మీద నమ్మకం మరింత పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎం.వి చట్టంప్రకారం చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ట్రాఫిక్ రూల్స్, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి అతిక్రమణలపై అప్రమత్తం చేస్తూ, వాటి వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.







# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 8)

రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. నాయుడుపేటలో సుమారు 200మంది ఆటో డ్రైవర్లతో సీఐ బాబి, ఎస్ఐ శ్రీహరిబాబు సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆడవారిపట్ల అసభ్యంగా ప్రవర్తించకుండా సభ్యతగా మెలగాలన్నారు. ఆటో డ్రైవర్ అసభ్యంగా ప్రవర్తించిన, దౌర్జన్యం చేసిన 112 ఫోన్ చేయాలని తెలియజేశారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నూతన శిక్షణా తరగతులు

## జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యం

### తడుకు చందు

### నూతన కమిటీని ప్రకటించిన జిల్లా కన్వీనర్ సన్నీ



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 8)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో విక్రమ్ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నూతన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ సన్నీ పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. జాతీయ పునర్నిర్మాణము లక్ష్యంగా ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు విద్యారంగా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి ఏకక విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు ధర్నాలు చేస్తూ ఎలాంటి ఆందోళకతమైనటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ నాయకత్వంలో నూతన కమిటీను ప్రకటించారు.నగర కార్యదర్శిగా వినయ్ సహాయ నగర కార్యదర్శిగా భరత్ వైస్ ప్రెసిడెంట్ గా మణిదీప్ అఖిల్ హాస్టల్ ఇంచార్జ్ సాయి అజయ్ సోషల్ మీడియా ఇన్చార్జిగా సుధీర్ కేల్ కన్వీనర్గా భరత్ టౌన్ ఎగ్జిబిటెడ్ నెంబర్ గా నరసింహ మణికుమార్ ముని ప్రదీప్ ముని నరేంద్ర గణేష్ ముజీబ్ ఎన్నుకున్నారు నగర కార్యవర్గానికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ, నాయుడుపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బాగ్ కన్వీనర్ తడుకు చందు,తిరుపతి జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ హరి నారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో శనివారం అన్ని పాఠశాలలకు వర్కింగ్ డే

## ఎంఈఓ 2

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 8)

తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సెలవు దినమైన రెండవ శనివారం స్కూల్లు నడుపుకునేందుకు అన్ని పాఠశాలలకు అనుమతులు రెండవ శనివారం అయినప్పటికీ ఈ శనివారం అన్ని పాఠశాలలకు వర్కింగ్డే అని నాయుడుపేట మండలం రెండో ఎంఈఓ మునిరత్నం తెలియజేశారు. ఈమధ్య వరసగా కురిసిన విపరీతమైన వర్షాలకు కొన్ని రోజులు పాఠశాలకు సెలవు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే కనుక ఆ సెలవు దినాలలో వెనకబడ్డ పాటలను పూర్తి చేసేందుకు ఇలా రెండవ శనివారం ఉపయోగించుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారని ఆయన ఆదేశానుసారం ఈ రెండవ శనివారం పాఠశాలలు నిర్వహించుకునేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# బెల్ట్ షాపు పై దాడి

### 8 క్వార్టర్ బాటిళ్లు సీజ్

### ఒకరు అరెస్టు



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)

మండల కేంద్రమైన కంభం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపు పై ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఊస శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 8 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మీకు లేదా..

### టీడీపీ వారిని కాపాడటమే మీ బాధ్యతా..?

### నాపై పోస్టులు పెడుతున్నా వారిపై కేసు పెట్టరా?

### యర్రగొండపాలెం సిఐ ప్రభాకరరావు పై వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్ఛార్జి, నవంబర్ 8)

తెలుగుదేశం పార్టీ వారిని కాపాడటమే మీ బాధ్యతా? ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ యర్రగొండపాలెం సిఐ ప్రభాకరరావుపై వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. చట్టాన్ని న్యాబద్దంగా కాపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాల్సి ఉందంటూ యర్రగొండపాలెం ఆయన ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో జరిగిన తప్పును సోషల్ మీడియాలో పోస్టుచెస్తే, స్థానిక శాసన సభ్యుడిని అయిన నా మీద కేసు పెట్టారు. మరి తమరు శాసనసభ్యునిపై అనుచితంగా అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న అధికార పార్టీ వారిపై కేసులు ఎందుకు పెట్టరంటూ ప్రశ్నించారు. ఇదే నియోజక వర్గంలో ఎమ్మెల్యే అయిన నామీద పోస్టులు పెడుతున్నా వారిపై కేసు పెట్టరా అంటు ఆయన గట్టిగా నిలదీశారు కేసులు పెట్టి అణగతొక్కడం అనేది కూటమి ప్రభుత్వం తరుపున బాగుంటుందేమో గాని ప్రజలు హర్షించరనేది గుర్తుపెట్టుకోవాలని ఆయన తెలిపారు. అంతేగాక అధికార పార్టీకి సంబంధించిన వారిని కాపాడాల్సిన బాధ్యత లేక ప్రజలందరికీ ఒకే న్యాయం చేయాల్సిన బాధ్యత అనేది ప్రజలకు మీరే చెప్పాలని ఆయన మండిపడ్డారు. విచ్చలవిడిగా పోస్టులు పెడుతున్నా వారందరిని కట్టడి చేయాలని, మీరు ఒకే పార్టీ వైపు పనిచేయడం మానుకోవాలని కోరుతున్నానంటూ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి ఒబుల్ రెడ్డి, జెట్ పిటిసి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో అభివృద్ధికి సిడ్బి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)

విభజిత నెల్లూరు జిల్లా జిడిపి కేవలం వ్యవసాయం ద్వారా మాత్రమే పెరిగే అవకాశం ఉన్నందున, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి సిడ్బి కృషి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కోరారు. శుక్రవారం నగరంలోని ప్రైవేట్ హెూటల్లో ఎంఎస్ఎంఇ క్లస్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ ను సిడ్బి స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన మూడు క్లస్టర్లు ఆశాజనక పురోగతిలో లేనందున, వాటి ఉత్పత్తిని పెంచే విధంగా, ఆర్థిక వృద్ధికి సిడ్బి ఇతోధికంగా తోడ్పడాలన్నారు. సిడ్బి స్కీమ్లో ఉన్న వారందరికీ ఆర్థిక సహాయం అందించడం, మెరుగైన మార్కెట్ వ్యూహాలను గుర్తించడం, తద్వారా వారి అవకాశా లను పెంచాలన్నారు. అదేవిధంగా జిల్లాలో బత్తాయి మామిడి తదితర పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని వారికి స్థానిక మార్కెట్ కాకుండా పెద్ద ఎత్తున విదేశాలకి ఎగుమతి చేసే విధంగా చూడాలన్నారు. అలాగే బత్తాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు సాంకేతిక సహకారం అందించాలన్నారు. అదేవిధంగా డిఆర్డిఎ ద్వారా మహిళా సంఘాలు తయారు చేస్తున్న పలు రకాల ఉత్పత్తులకు ఈ – కామర్స్ ద్వారా ఆన్లైన్ అమ్మకాలు చేసుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. సిడ్బి హైదరాబాద్ రీజియన్ జనరల్ మేనేజర్ వేమూరి చంద్రమౌళి సిడ్బి లక్ష్యాలను వివరిస్తూ చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు మంజూరు చేయడానికి చిన్న వ్యాపార యూనిట్ల ద్వారా రుణాలను ప్రోత్సహించడానికి వాణిజ్య బ్యాంకులు , ఇతర ఆర్థిక సంస్థలకు రీఫైనాన్సింగ్ చేస్తుందన్నారు. అలాగే చిన్న వ్యాపార యూనిట్ల బిల్లులను తగ్గించడంతో పాటు వ్యాపారాలకు సహాయం చేయడానికి మరిన్ని తగ్గింపులు అందిస్తుందన్నారు. ఇతర దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే చిన్నస్థాయి యూనిట్లకు సహాయం చేయడంతో పాటు అటువంటి ఎగుమతిదారుల ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రదర్శనలలో ప్రదర్శించడానికి ఎస్ఐడీబీఐ సహాయం చేయడంతో పాటు ఆ ఖర్చులను కూడా భరిస్తుందన్నారు. అలాగే మంచి వ్యాపారవేత్తలకు సీడ్ క్యాపిటల్, వ్యాపారాన్ని నిలబెట్టుకోవడం కోసం సాఫ్ట్ లోన్లు అందిస్తుందన్నారు.ఈ సమావేశంలో సిడ్బి ప్రతినిధి సురేష్, డి ఐ సి ఎడి శ్రీనివాస్, యం ఎస్యంఇ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఆధ్వర్యంలో డిసెంబర్ 8న భగవద్గీత పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గీతాజయంతి పర్వదినం పురస్కరించుకొని భగవద్గీత పోటీలు డిసెంబర్ 8వ తేదీ ఆదివారం ఉదయం 9-00 గం నుండి ఒంగోలు మంగమూరు రోడ్డు లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం రఘుపథం నందు నిర్వహిస్తారు. 6,7 తరగతుల విద్యార్థులు ఒక గ్రూప్గా,8,9 తరగతుల విద్యార్థులు రెండో గ్రూప్గా భగవద్గీత - 6 వ అధ్యాయం -ఆత్మ సంయమయోగః లో పోటీలు నిర్వహించబడుతుందన్నారు. సంపూర్ణ భగవద్గీత లో 18 సంవత్సరాలలోపు వారు ఒక గ్రూప్ గా,18 పై బడినవారు రెండో గ్రూప్ గా పోటీలు నిర్వహిస్తారు. మొత్తం 4 గ్రూపులకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేస్తారు. భగవద్గీత పోటీలు కరపత్రం ఈరోజు పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం లో కమిటీ వారి చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడా రామ్మోహన్ , టి.వి.యస్.శర్మ , సోమేపల్లి వేంకటేశ్వర్లు , శ్రీ మైనంపాటి నరసింహారావు , శ్రీ రావినూతల రామకృష్ణ టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ పాల్గొన్నారు.పాఠశాల యాజమాన్యం వారు, తల్లితండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. పూర్తి వివరాలకు 7386662048 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# గోవుల పై జాలి లేదా

### ప్రేమతో చూసుకోవాల్సిన గోవులను రోడ్లపై వదిలేసిన యజమానులు



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)

కంభం పట్టణంలోని సినిమాహాలు సెంటరులో రోడ్లపై తిరుగుతూ సరైన ఆహారం లేక ఏమి తినాలో తెలియక రోడ్లపై విసిరేసిన ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, టీ కప్పులు తిని వాటిని జీర్ణించుకోలేకపోతున్నాయి మూగజీవులు. వీటిని పట్టించుకొనే వాళ్లే లేరు. రోడ్లపై ఉన్న ఇతర పదార్థాలు తిని గోవుల శరీరం పై బొబ్బలు వచ్చి పుండ్లుగా మారిపోయినా గోవులను పట్టించుకొనే వాళ్లే లేరన్నారు. ఇలాగే వదిలేస్తే మిగతా గోవులు కూడా ఇలాగే అనారోగ్యానికి గురవుతాయన్నారు. గోవులను రక్షించుకోవటం మీ బాధ్యత కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటిని చూస్తే మాకే జాలి కలుగుతుందని, వీటి యజమానులు ఎక్కడ ఉన్నా వెంటనే గోవులను ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని స్థానిక ప్రజలు గోవుల యజమానులను కోరుతున్నారు.

# శ్రీసిటీలో సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 8)

జిల్లా పోలీసు శాఖ,సైబర్ నేర విభాగం,శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివిధ పరిశ్రమల ఐటి, మానవ వనరుల మేనేజర్లకు శుక్రవారం శ్రీసిటీలో 'సైబర్ క్రైమ్, సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రకాల సైబర్ నేరాలు, బెదిరింపులు,నివారణ చర్యలు,సంబంధిత ఇతర అంశాలపై హైదరాబాద్లోని సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఐఎల్ నరసింహారావు వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్సు విభాగాధికారి వై రమేష్,అవగాహన సదస్సు నిర్వహణకు శ్రీసిటీని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ వర్గాలకు దీని ఆవశ్యకత ఎంతైనా ఉందన్న ఆయన, సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా లేకుంటే జరిగే నష్టాలను అర్థం చేసుకోవడంతో పాటు రక్షణ వ్యవస్థ కోసం చేపట్టాల్సిన నియంత్రణ చర్యల గురించి వివరంగా తెలుసుకోవాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు సదస్సు ముఖ్య ఉద్దేశ్యాలను వివరిస్తూ,తిరుపతి పోలీసు ప్రత్యేక చొరవ మేరకు,జిల్లావ్యాప్తంగా వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా పారిశ్రామిక వర్గాల ప్రయోజనాల కోసం జిల్లాలో ప్రత్యేకంగా శ్రీసిటీలో పరస్పర చర్చా సదస్సు నిర్వహిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమం సైబర్ దాడుల నుంచి ఎలా తప్పించుకోవాలి,పని ప్రదేశాలు మరియు ఇంటి వద్ద ఇంటర్నెట్ను ఎలా సురక్షితంగా ఉపయోగించాలి వంటి ప్రాథమిక సైబర్ సెక్యూరిటీ అంశాలపై అవగాహనను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. నరసింహారావు తన ప్రసంగంలో ప్రస్తుత సైబర్ బెదిరింపులు, ఆర్థిక మోసాల వ్యూహాలు, కంప్యూటర్ హ్యాకింగ్ తో పాటు పెరుగుతున్న డిజిటల్ విజిలెన్స్ అవసరాన్ని ప్రస్తావించారు.సైబర్ నేరాలలో ఆర్థిక నేరాలది అగ్రస్థానం అన్న ఆయన, ఇందుకోసం వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ల నుండి వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు. 'ర్యాన్సమ్ వేర్' వంటి సైబర్ అటాక్ల గురించి వివరిస్తూ, కార్పోరేట్ డిజిటల్ ఆస్తులు లక్ష్యంగా దీనిని వినియోగిస్తూ కంపెనీలు,వ్యక్తుల నుండి పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారని తెలిపారు. దీనిని అరికట్టేందుకు ఏఐ-ఆధారిత భద్రతా వ్యవస్థలను సిఫార్సు చేశారు.ఇంకా ప్రధాన భద్రతా ఉల్లంఘనలకు దారితీసే సాధారణ మానవ తప్పిదాలను గురించి వివరించారు. ఇంటర్నెట్ సంబంధిత కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రత్యేక చిట్కాలను సూచించారు.ఆయా వెబ్సైట్ ప్రామాణికతను ధృవీకరించడం చాలా ముఖ్యమని హెచ్చరించారు. సైబర్ నేరాలకు సంబంధించిన కొన్ని కేస్ స్టడీలపై ఆయన చర్చించారు. ఈ సదస్సులో శ్రీసిటీ సీఐ బి.వి.శ్రీనివాసులు, శ్రీసిటీలోని పరిశ్రమలకు చెందిన 120 మంది హెచ్ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్లు హాజరయ్యారు.

# మున్సిపల్ కమిషనర్‌తో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)

నెల్లూరు నగర ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అయ్యారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పలు విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. జాఫర్ సాహెబ్ కెనాల్, సర్వేపల్లి కెనాల్ రివీట్ మెంట్ వాల్ ఎత్తు తక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని, అక్కడ గోడ ఎత్తు పెంచడం కాని లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. దీని వలన అనేక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ ఫెన్సింగ్ను తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో 100 కోట్లతో జాఫర్ సాహెబ్ కెనాల్ రివీట్ మెంట్ వాల్‌తో పాటు వాకింగ్ ట్రాక్‌ను, గ్రీనరీ కోసం ఏర్పాట్లు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇప్పటికే కొన్ని బంకులను ఏర్పాటు చేసినందు వలన స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని తెలియచేసారు. ప్రణాళిక ప్రకారం.. అక్కడ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కమిషనర్‌కి తెలిపారు. ఒకవేళ తప్పని సరి పరిస్థితిలో అక్కడ వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసే టట్లు అయితే....గతంలో కెనాల్ రివీట్ మెంట్ కోసం అక్కడ నివాసాలను, షాపులను ఖాళీ చేసిన పేద వారికి.. అవకాశం ఇవ్వాలని కోరారు. కమీషనర్ తప్పకుండా పరిశీలిస్తానని తెలియచేసారు. హైవే వైపు నుంచి చిల్డ్రన్స్ పార్క్ గుండా భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించడం ద్వారా ఆ రోడ్డు గుంతల మయంగా మారడం తో పాటు పలు ప్రమాదాలు జరుగుతున్నాయని భారీ వాహనాలు ఆ రోడ్డులో ప్రవేశించకుండా అదుపు చేయాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ ఆ ప్రాంతంలో భారీ వాహనాలు ప్రవేశించకుండా గడ్డర్లు ఏర్పాటు చేసేందుకు.. ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రామలింగాపురం ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద సిగ్నల్ లైట్లు లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఆ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో గ్రీనరీ పెంపొందించాలని కోరారు. సర్వేపల్లి కెనాల్ వెంబడి కూడా గ్రీనరీ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వేపల్లి కెనాల్ వద్ద తప్పక గ్రీనరి అభివృద్ధి చేస్తామని కమిషనర్ తెలిపారు. డివిజన్‌లలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులందరికి తప్పక తెలియజేయాలని, తద్వారా స్థానిక సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ప్రజలకు పరిపూర్ణంగా మేలు చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. కౌన్సిల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపికకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కమిషనర్‌ను కోరగా లెటర్ ఫార్మేట్లో అందజేయాలని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్‌లు వారి వారి డివిజన్‌లలో ప్రజా సమస్యలను కమిషనర్‌కి వివరించి ఆయా సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం 51 డివిజన్ కు చెందిన మహిళకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ వసతి కల్పించే విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరుతూ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలో వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, షేక్ కరీముల్లా, కామాక్షి దేవి, జయలక్ష్మి, సీనియర్ నాయకులు హంజా హుస్సేనీ, సిద్దిక్, నేతాజీ సుబ్బారెడ్డి, అలీం, సందాని, యస్దని, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసిన 51వ డివిజన్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో 31వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిల్ల ఆదిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, అక్కి చంద్రారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## చెరువులు, కాలువల ఆధునీకీకరణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

జిల్లాలో ఉన్న మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఇరిగేషన్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో సాగునీటి చెరువులు, కాలువల పరిస్థితులు, జిల్లాలో చేపట్టిన సాగునీటి చెరువులు, కాలువల ఆధునీకరణ పనుల పురోగతి పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చెరువులు, కాలువల ఆధునీకరణ పనులను సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారిగా మేజర్, మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర నివేదికతో పాటు ఎస్టిమేషన్స్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో త్వరలో చేపట్టనున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ముందస్తు చర్యలు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వరలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే కేసులు బనాయిస్తాం

సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 8)

సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామం లో గత మూడు రోజుల క్రితం బండి నవీన్ అనే రౌడీ షీటర్ ను సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కథనం ప్రకారం శానంపూడి గ్రామంలో బండి నవీన్ అనే రౌడీషీటర్ హల్ చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని , ఈ విషయం స్థానిక ఎస్సై బి మహేంద్రకి ఫోన్ ద్వారా సమాచారంతో వెంటనే ఆయన సిబ్బందిని వెంటబెట్టుకొని బండి నవీన్‌ని తమ ఆధీనంలోకి తీసుకొని అరెస్టు చేశారు. అనంతరం ఆయనపై కేసు బనాయించి న్యాయస్థానంలో హాజరపరిచారు. అనంతరం న్యాయమూర్తి జ్యూడిషియల్ రిమాండ్ విధించినారని ఎస్సై బి.మహేంద్ర పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఎవరైనా ఏ గ్రామంలో అయినా ప్రజల పట్ల అల్లరి మూకలు అసభ్యంగా మాట్లాడిన దురుసుగా మాట్లాడిన పోలీస్ నియమ, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా సరే ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా జిల్లా పోలీస్ బాస్ ఆదేశాల మేరకు చట్టపరంగా వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామని ఎస్సై బి.మహేంద్ర పదేపదే హెచ్చరిస్తున్నాడు.మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీలలో పోలీస్ రూల్స్ కి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ ఎస్సై బి.మహేంద్ర అల్లరి మూకలకు హెచ్చరిస్తున్నాడు.

## ఆస్తి, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి

రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలపై మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తద్వారా నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల మొండి బకాయిలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రూరల్, సిటీ పరిధిలో గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అన్ని గుంతలను త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో అనధికారికంగా 7000 కి పైగా కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లో, ఆక్రమిత స్థలాల్లో ఇళ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారి నుంచి నుంచి కూడా కుళాయి పన్నులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఓబులేసు నందన్, డిప్యూటీ కమిషనర్, చెన్నుడు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రామ్మోహన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## చాగోల్లులో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామ సభ 50 దరఖాస్తులు స్వీకరణ

- పంచాయతీ సర్పంచ్ ఎల్ లతా చంద్రశేఖర్ - తహసీల్దార్ వి లావణ్య



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 8)

మండల పరిధిలోని చాగోల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ లతా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహసిల్దార్ వి. లావణ్య మాట్లాడుతూ సర్వేలో ఆన్లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్లైన్‌లో నమోదు కాకపోయినా పాస్ బుక్ లో పాత లబ్ధిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆమె తెలియజేశారు. తద్వారా సభలో 50 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్. లతా చంద్రశేఖర్, వైసిపి సీనియర్ నాయకుడు ఎల్. చంద్రశేఖర్, టిడిపి నాయకులు టి. శ్రీనివాసులు, వి. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి. ఏ. కోటేశ్వరరావు, వీఆర్వో జి. రవి, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 8)

మార్కాపురం బీ కన్వెన్షన్ హాల్ లో వైసీపీ నాయకులు నూనె శివారెడ్డి కుమారుడు వీరేంద్ర రెడ్డి వివాహ మహోత్సవంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం పెద్దారవీడు మండలంలో ప్రకటించారు. అనంతరం పెద్దారవీడు మండలం గోబ్బూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర రెడ్డిని ఇటీవల చికిత్స చేయించుకున్న వైసీపీ నాయకులు బత్తుల కాశయ్యనును వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అనంతరం మండల వైసిపి నాయకులు , కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోకల ఆవులయ యాదవ్, మనలా సీనియర్ నాయకులు సేనా రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బుజ్జి, సర్పంచులు ఆదినారాయణ యాదవ్, శివ కృష్ణారెడ్డి, రామాంజనేయ రెడ్డి, రమేష్, వైసీపీ నాయకులు ఆవుల నాగిరెడ్డి, సహదేవుడు, ముత్యాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష ఎమ్మెల్యే అంటే అంత చులకనా..? ప్రజాస్వామ్య బద్దంగా కచ్చితంగా పోరాటం చేస్తాం

- దేనికి భయపడేది లేదు - వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 8)

ప్రతిపక్ష ఎమ్మెల్యే అంటే అంత చులకనా అని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్దంగా కచ్చితంగా పోరాటం చేస్తాం, దేనికి భయపడేది లేదన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన ఐదు నెలల నుండి అత్యాచారాలు, అరాచకాలు, హత్యలు, అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులు,పేకాట క్లబ్బులు, అక్రమ రేషన్ బియ్యం పై ప్రశ్నిస్తూ అధికారులకు ఫిర్యాదు చేశాం. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య దెబ్బతింటుంది,ప్రజాస్వామ్యంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లకు సంబంధం లేకుండా పల్లెపండుగా కు సంబంధించి కేంద్రం నుండి వచ్చే నిధులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఇష్టానుసారంగా పాడింది పాటగా,ఆడిందే ఆటగా ప్రజాప్రతినిధులకు తెలియకుండా నాసిరకంగా అవసరం లేని చోట పనులు చేస్తున్నారు. ఈవిషయాన్ని పై అధికారులు కలెక్టర్, ఎస్పీ కి చెప్పిన చర్యలు శూన్యం. ఇక మాకు మిగిలింది ఒకే మార్గం. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్ అయిన పత్రిక,మీడియా ద్వారా మా గళాన్ని వినిపిస్తున్నాం. ఒక శాసనసభ్యునిగా అడుగుతున్న ఇక్కడ జరుగుతున్న తప్పుని ఈ రాష్ట్రంలో జరుగుతున్న తప్పుని ఒక ఎమ్మెల్యే కాకపోతే ఎవరు ప్రశ్నించాలి, ప్రశ్నిస్తున్నాం అంటే తప్పులు జరుగుతున్నాయి అని అర్థం చేసుకోవాలి.సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు,ఇక్కడ ఉన్నటువంటి ఎస్పీ,డీఎస్పీ, సీఐ ని అడుగుతున్న టీడీపీ వాళ్ళు చేస్తున్న తప్పుపై మాట్లాడడం తప్పు అయితే చెప్పలేని భాషలో చెప్పలేని రాతతో బూతులతో మాపై చేస్తున్నటువంటి దాడిని ఎవరు అరికట్టాలి.ఏమి తప్పులు చేశామని కేసులు పెడుతున్నారు. ఎందుకు కేసులు పెడుతున్నారు. హద్దు మీరి మాట్లాడామా, ఎవరినైనా కించపరుస్తూ మాట్లాడామా, ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బుల వల్ల అనేక కుటుంబాలు నాశనమై రోడ్డున పడ్డాయి. అనేక రాష్ట్రాల్లో పేకాట క్లబ్బులు బ్యాన్ చేయబడ్డాయని తెలిపారు. మీకు కొమ్ముకాసే పత్రికలు, మీడియాలో కూడా ఈ వార్తలు వచ్చాయి వాటి మీద కూడా కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, జడ్పిటిసి విజయ్ భాస్కర్, మాజీ ఎంపీపీ బాల గురవయ్య, మండల నాయకులు జబి ఉల్లా, సేనా రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదియోగి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

ఒంగోలులో మండలం కొప్పోలు గ్రామం రెండవ లైను ఎన్టీఆర్ కాలనీలో రిడప్షన్ స్కూల్లో, అనాధ పిల్లలకు పలకలు, ఎగ్జాంప్యాడ్,బలపాలు, పెన్సిళ్లు , బిస్కెట్ ప్యాకెట్లును భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, ఆదియోగి ఫౌండేషన్ చైర్మన్ బొంతల కృష్ణ వారి సతీమణి కుసుమాంబ వారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఇంచార్జి,భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ కిషోర్ మోర్చా ఆధ్వర్యంలో ఈ యొక్క ఆదియోగి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, అదేవిధంగా చిన్న సన్నకారు రైతులకు కూడా ఈ ఫౌండేషన్ ద్వారా చేయూతనివ్వాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సెగ్గెం శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ చేపల మార్కెట్‌ని సందర్శించిన మంత్రి

## మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని మంత్రిని కోరిన వ్యాపారులు

పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు మరుగుదొడ్లు నిర్మిస్తామన్న మంత్రి డోలా






(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 8)

చేపల మార్కెట్‌లో పార్కింగ్‌కి స్థలం కేటాయించడంతో పాటు, మరుగుదొడ్లు నిర్మిస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం మంత్రి ప్రకాశం జిల్లా సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని వ్యాపారులు మంత్రిని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు సిబ్బందికి మరుగుదొడ్లు కూడా నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మార్కెట్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు అపన్న హస్తం విజయశ్రీ



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 8)

సీఎం చంద్రబాబు సహాయ నిధితో పేదలకు అప్పన్న హస్తం అందిస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రారం ముగ్గురు బాదితులకు రూ. 2.70లక్షలకు పైగా సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పేదలకు పెద్ద దిక్కుగా నిలిచి ఆదుకుంటున్నారన్నారు. 5 నెలల్లోనే రూ. 10లక్షలకు పైగా సహాయ నిధులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

# సర్వేపల్లి నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)

నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రాష్ట్రంలోనే సర్వేపల్లి నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వెంకటాచలం మండలం చెముడుగుంట సమీపంలోని శ్రీడ్స్ కల్యాణ మండపంలో గిరిజనుల ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, జిల్లా, మండలస్థాయి అధికారులు హాజరై గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. సర్వేపల్లి నియోజకవర్గం 5 మండలాల నుంచి గిరిజనులు భారీగా తరలివచ్చారు. గిరిజనుల అర్జీలు ఆన్‌లైన్ నమోదు కోసం 15 ప్రత్యేక కౌంటర్లు, ఆధార్ కార్డుల నమోదు కోసం ఐదు ప్రత్యేక కౌంటర్లు, 25మంది సచివాలయ ఉద్యోగులతో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు



సోమిరెడ్డి అన్నారు. గిరిజనులకు అన్ని సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా సోమిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు తదితర ధ్రువీకరణ పత్రాలు లేని గిరిజనులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచి పేదరికం నుంచి ఆయా కుటుంబాలు బయటపడేందుకు విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు సోమిరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కూడా పక్కదారిపట్టించి గిరిజనులకు మొండిచెయ్యి చూపిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణ రాయితీ పథకాలను కూడా అమలుచేయలేదని మండిపడ్డారు. అమాయక గిరిజనుల భూములను కూడా పెద్ద ఎత్తున ఆక్రమించేసారని, ఫ్రీ హోల్డ్ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వీటన్నిటిపై విచారించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పారు. పారిశ్రామిక వేత్తలు, దాతలు, మిత్రుల సహాయ సహకారాలతో సర్వేపల్లి నియోజకవర్గంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న గిరిజన కుటుంబాల ఆర్థిక పరిపుష్టికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

### ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదికకు అర్జీల వెల్లువ

గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలివచ్చారు. ఆయా మండలాల ప్రత్యేక కౌంటర్ల వద్ద అర్జీలను ఆన్లైన్ చేయించుకుని అధికారులకు అందజేశారు. ఎక్కువగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అర్జీలు అందజేశారు. చాలామంది గిరిజనులు ఆధార్ కార్డులు , జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలని అర్జీలు అందజేశారు. తమ భూములను కొంతమంది ఆక్రమించారని, ఆ భూములను తమకు ఇప్పించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు కూడా మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమల, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు గంగాభవాని, హేనాసుజన్, వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్‌శాఖల ఎస్‌ఈలు అశోక్‌కుమార్, వెంకటరమణ, విజయన్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎంపిడివో కల్పన, తహశీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వాహనాలు ఆపిన వారికి చలానా ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన కఠిన చర్యలు తప్పవు

ప్రతిరోజు రెండు పూటలా పోలీస్ వాహనంతో గస్తీ తిరుగుతున్న సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, నవంబర్ 8)

సింగరాయకొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో నివారించేందుకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం తన క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకుని పట్టణములోని కందుకూరు రోడ్డు సెంటర్ నుంచి పాకల రోడ్డు వరకు రోడ్డుకి రెండు పక్కల ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో నివారిస్తున్నాడు అని గ్రామపంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎస్ఐ బి మహేంద్ర బాధ్యతలు చేపట్టకముందు పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది . కానీ పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎస్సై మీ మహేంద్ర కందుకూరు రోడ్డు జంక్షన్ వద్ద నుంచి పాకల రోడ్డు వరకు రోడ్డుకు రెండు పక్కల చెట్లు పూర్తిస్థాయిలో రోడ్డుమీదకి పై భాగంలో వచ్చినాయి వీటిని గమనించిన ఎస్సై మహేంద్రా తన సొంత నగదుతో చెట్ల కొమ్మలను కూలీల ద్వారా పూర్తిస్థాయిలో తొలగించినాడు ఇప్పుడు విశాలంగా పట్టణంలో రోడ్డుపక్కల క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంది. శుక్రవారం ప్రతిరోజు గస్తీలో భాగంగా ఉదయం సప్తగిరి షాపు ముందు రోడ్డు మీద అడ్డంగా ఆపి ఉన్న ఆటోలను గస్తీలో భాగంగా గమనించినాడు వెంటనే ఆటోల వద్దకు వెళ్లి ఆటో ముందు బాగానే ఉన్న నెంబర్ ప్లేట్‌ను ప్రభుత్వ సెల్ఫోన్లో అందించినాడు చలానా రూపంలో నగదు ఎస్సై బి.మహేంద్ర ఆటో వాళ్లకు తెలియజేసినాడు రోడ్లమీద ఇలా అడ్డదిడ్డంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే ఇదే పరిస్థితి అదనంగా ఉంటుందని ఆయన హెచ్చరించాడు. ఈ విషయం గమనించిన ప్రయాణికులు ప్రజలు పాదచారులు పలు వాహనదారులు ఎస్సై బీ మహేంద్ర పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాకతో పట్టణములు ఆయన రాకతో పట్టణములో ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో నివారించగలిగినాడు నిన్న మొదటి వరకు రోడ్ల పక్కన రెండు వైపులా చిరు వ్యాపారస్తులు పూర్తిస్థాయిలో రోడ్లను ఆక్రమించుకొని వారి వారి వ్యాపారాలు చేసుకునేవారు దీనివల్ల వాహన దారులకు ప్రజలకు మొన్నటి వరకు ఇబ్బందిగా ఉండేది ఇది గమనించిన ఎస్సై బి మహేంద్ర వెంటనే అది అడుగులు వెనక్కి చిరు వ్యాపార స్తులనువెనక్కి పంపించి ట్రాఫిక్ సమస్య లేకుండా పాదచారులకుప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేశాడనిమండల ప్రజలు చెప్పుకుంటున్నారు.

### లేడీస్ ఫ్రాన్సిస్ షాప్ ముందు ఆక్రమణ తొలగించండి
### ఎస్ఐ బి మహేంద్రకు ప్రజల విన్నపం

సింగరాయకొండ పట్టణంలోని పట్టాభి వారి వీధికి వెళ్లే ఎంట్రన్స్ వద్ద కుడిచేతి పక్కన ఉన్న ఫ్యాన్సీ షాపు యాజమాని ప్రభుత్వ స్థలమును ఆక్రమించి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాడని ప్రజలు ఈ విషయం గమనించి స్థానిక పోలీసులకు తెలియజేస్తున్నారు . ఆయన షాపులో ఉండే వస్తువులు బయటకు తీసుకువచ్చి కర్రలు కట్టి రోడ్డు ముందుకు వచ్చి ప్రభుత్వ స్థలమును ఆక్రమించడమే కాకుండా ప్రతిరోజు ఈ షాపు వద్ద కి వచ్చేటువంటి కస్టమర్లు వారి వారి వాహనాలు రోడ్డు మీద ఆపుకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయంపై ఎస్ఐ బి మహేంద్ర వెంటనే స్పందించి ఫ్యాన్సీ షాప్ యాజమాన్యం ఆక్రమించుకున్న తన షాపు ముందు కట్టి ఉన్న కర్రలను తొలగించినట్లయితే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని గ్రామపంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు.

## పిసిపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలి

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, నవంబర్ 8)

మండల పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జెఫన్యా అధ్యక్షతన జనరల్ బడి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి పలువురు పిసి పల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని, మండలానికి సాగు త్రాగునీరు అందించాలని అర్జీలు అందజేశారు. కిడ్నీ బాధితులు ఎక్కువగా ఉన్నారని, రామతీర్థం జలాలు ప్రతిరోజు మండలానికి వచ్చేలా చూడాలని గతంలో నీళ్లు రాకుండానే లక్షల నిధులు బొకేసారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే డాక్టర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు. అనంతరం అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా పిహెచ్సిలో అన్ని సౌకర్యాలతో ఉన్నటువంటి వైద్యం అందుతుందని విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్య ఇస్తామని ఆయన అన్నారు. అనంతరం 80 లక్షలతో నిర్మిస్తున్నటువంటి సిసి రోడ్ నాయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన అధికారులకు తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థి భూమిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ మండల గ్రాండ్ సభ్యులకు తెలియజేసి మండల అభివృద్ధికి కేటాయించాలని ఆయన అడిగారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెద్దిరెడ్డి , లక్ష్మీకాంతం ,ఓకే రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్ శర్మ ,సర్పంచులు పరిమి వెంకటరావు, తిరుపతయ్య, మరియమ్మ ,ఎంపీటీసీలు మూల సీత ,అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.





## హరిహర క్షేత్రంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి భజన









(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 8)

శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం రాత్రి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి మహా పడిభజన కార్యక్రమం జరిగింది. సర్వ దీక్ష స్వాముల అయ్యప్ప స్వామి కీర్తనలతో స్వామి వారి మహా పూజ ఘనంగా నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ అయ్యప్ప స్వామి సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు, భక్తులకు అల్పాహారం, అన్న ప్రసాదాల వితరణ అందచేసారు.

ఈ కార్యక్రమంలో శిద్దా పెద్ద బాబు, శిద్దా బాలాజీ, చీమకుర్తి పరిసర ప్రాంతాలకు చెందిన సర్వ దీక్షా స్వాములు, చీమకుర్తికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# హర హర మహాదేవ

## శివనామస్మరణతో మారు మ్రోగిన నెల్లూరు వీఆర్‌సి క్రీడా మైదానం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)**

కార్తీక మాసం సందర్భంగా నెల్లూరు నగరంలో వి. ఆర్. సి క్రీడా మైదానంలో లక్ష దీపోత్సవం వేడుకలు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో భాగంగా మొదటి రోజు వేద పండితులు చేతుల మీద ధార్మిక కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, కలిశా స్థాపన చేసి వినాయక పూజను నిర్వహించారు. త్రయంబకేశ్వర



జ్యోతిర్లింగాన్ని ఆవిష్కరిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభిషేకం నిర్వహించారు. అనంతరం శత్రుత్వాది అభిషేకం అందరంగా వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భక్తులు తండోపతండాలుగా కలిసివచ్చి పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ పుణ్యతులు అవుతున్నారు, మూడు రోజులపాటు ఈ కార్యక్రమానికి భక్తులందరూ కలిసి వచ్చి పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ " కార్తీక మాసంలో భాగంగా లక్షద్వీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం తొమ్మిదవ సంవత్సరం సంవత్సరము ఇక్కడ ఒక్కొక్క లింగాన్ని మనం రిపేస్ట్ ఇస్తాము ఆ సందర్భంగా ఈ ఏడాది



నాసిక్ నుండి త్రయంబకేశ్వర జ్యోతిర్లింగాన్ని ఆవిష్కరించాం. అయోధ్య నుంచి బాల రాముని యొక్క నమూనా అని తెచ్చి ఇక్కడ ఉంచామని పూజలు చేస్తున్నామని తెలిపారు. అలాగే 20 అడుగుల మహాశివుని లింగాన్ని ప్రతిష్టాత్మకంగా ఆవిష్క్రరించాము అని తెలిపారు, నిత్యం పూజలు చేసే పూజారులు కూడా ఉన్నారని తెలిపారు. భక్తులందరూ విచ్చేసి స్వామి యొక్క కృపా కటాక్షలను, ఆశీస్సులు పొందగలరు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది బాగానే ఏడాది కూడా పిఆర్సి క్రీడా మైదానంలో లక్ష దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరపడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ కార్తీకమాసంలో అందరూ స్వామి యొక్క ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో , ఆశీస్సులతో ఎంతో ఘనంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ స్పందించాలి

## జర్నలిస్టు దీక్షకు డిజేఎఫ్ మద్దతు

## ఏడో రోజుకు చేరిన రిలే నిరహార దీక్ష



**(షణ్ముఖ వెలుగు, చీరాల, నవంబర్ 8)**

శిథిలావస్థలో ఉన్న పందిళ్ళపల్లి పి.హెచ్.సి భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం (డి జె ఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా యంత్రాంగం స్పందించాలని గత ఏడు రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న స్థానిక జర్నలిస్టు చెరుకూరి రాంబాబుకు డీజేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి ఎన్.నాగార్జున రెడ్డి మద్దతు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ప్రభుత్వం దృష్టికి వినతి పత్రాల ద్వారా సమస్యను తీసుకువెళుతున్నప్పటికీ ఇప్పటి వరకు పరిష్కరించకపోవడం వైద్యశాఖ అసమర్థతకు అద్దం పడుతుందని నాగార్జున రెడ్డి అన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న జర్నలిస్టు చెరుకూరి రాంబాబు మాట్లాడుతూ వైద్యశాఖ అసమర్థత నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు నిరుపయోగమయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సాయి, హెరిటేజ్ సొసైటీ రొండా దశరద్, రాజేష్, అనుభవ వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణితో మాజీ మంత్రి ఆదాల భేటీ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డితో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అగ్రనాయకులు జిల్లాలో జరుగుతున్న అనేక అంశాలపైన, జిల్లాలో పార్టీని మరింతగా బలోపేతం దిశగా చర్యలు చేపట్టే అంశాలపైన సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు భరోసాగా ఉండేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు ఈ భేటీలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మన రెడ్డి కోట రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు బద్దిపూడి రవీంద్ర, మాజీ ఏఎంసీ చైర్మన్ యేసునాయుడు, ఏపీ స్టేట్ మాజీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, షేక్ హంషిద్ అలీ, షేక్ మొయిద్దీన్, పార్టీ నాయకులు కొండేటి నరసింహరావు, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, శ్రీఆదిత్య, నవీన్, తదితరులు ఉన్నారు.

# కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

## వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేయుచున్న కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఒంగోలు కార్పొరేషన్‌లో 125 మంది కార్మికులను అర్ధాంతరంగా విధుల నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. వీరిలో 50 మంది అప్కాస్ ద్వారా చేరి పని చేస్తున్నట్లు, 75 మంది కరోనా టైంలో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవ చేసిన వారు కూడా ఉన్నారు అని, అలాంటి వారిని తొలగించడం చాలా బాధాకరం అని ఈ సందర్భంగా తెలియజేసారు. చాలి చాలని జీతాలతో కార్పొరేషన్లో పనిచేస్తున్నారు అని వారిని అర్థాంతంగా పనిలోకి రాకుండా నిలిపి వెయ్యడం వల్ల వారి కుటుంబాలు వీధిన పడతాయి అని అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో మాట్లాడి విధుల నుండి తొలగించిన కార్మికులకు మద్దతుగా నిలబడి వారి పోరాటాలకు మద్దతు ఇస్తామని తెలిపారు. అర్ధంతరంగా వారిని తొలగించుట వలన నగరంలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకు పోయి శానిటేషన్ సమస్యలు ఏర్పడట వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వెంటనే వారి సమస్యలపై చర్చించి ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

# పంచాయతీ భవనాలకు మోక్షం ఎప్పుడో?

## గాలికి వదిలేసిన గత ప్రభుత్వం

## కూటమి ప్రభుత్వం పై ఆశలు పెట్టుకున్న సర్పంచులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 8)**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో గత ప్రభుత్వం హయాంలో అసంపూర్తిగా పంచాయతీ భవనాలు నిర్మించారు. నియోజవర్గంలో మొత్తం 16 పంచాయతీ భవనాలు నిధులు సరిపోక ఎక్కడ పనులు అక్కడే కాంట్రాక్టర్లు నిలిపివేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో నిధులు కేటాయించినప్పటికీ పనులు ప్రారంభించారు . నిధులు సరిపోక మధ్యలోనే పనులు నిలిపివేశారు. గత ప్రభుత్వం వాటి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఇందుకు నిదర్శనం. గత ఐదేళ్ల కాలంలో నిధులు కేటాయించకపోవడం వలన పంచాయతీ భవనాలు పూర్తి చేయలేకపోయామని పలువురు కాంట్రాక్టర్లు సర్పంచులు వాపోయారు. నియోజవర్గంలో ఇప్పటికి కూడా కొన్ని పంచాయితీలకు పంచాయతీ భవనాలు లేకపోవడం వలన పంచాయతీ సర్పంచులు అధికారులు ఇబ్బంది పడుతున్నారు తెలిపారు. మండలంలో కొన్ని పంచాయతీలలో భవనాలు కోర్టు కేసులు వల్ల భవనాలు నిర్మించలేకపోయారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం పంచాయతీ భవనాలుపై ప్రత్యేక దృష్టి పెట్టి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**పూర్తికాని గ్రామ పంచాయతీ భవనాలు :** నియోజవర్గంలో ఎర్రగొండపాలెం, గొల్లవిడిపి, గుర్రపుశాల, కొమరోలు, గుట్టల ఉమ్మడివరం, ముడివేముల, కంకణాలపల్లి, రాజుపాలెం, వేల్లంపల్లి, తోకపల్లి, దేవరాజుగట్టు, యడవల్లి, మిట్టపాలెం, తిమ్మాపురం, రామసముద్రం, ఎండువారిపాలెం పంచాయతీ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి.

**పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి ఏమన్నారంటే :** నియోజవర్గంలో మొత్తం 16 పంచాయితి భవనములు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నిధులు సరిపోక ,ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే భవనాలను పూర్తి చేయిస్తానని తెలిపారు. కోర్టు కేసుల వల్ల ఆగిపోయిన పంచాయతీ భవనాలను కేసు పూర్తి అవగానే వాటిని కూడా నిర్మాణం చేపడతామని తెలిపారు.

# సోషల్ మీడియాపై ఉక్కు పాదం మోపిన పోలీస్ శాఖ

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 8)**

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకరమైన పోస్టు లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, అలాగే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తున్నాయని అందుకని ఎవరైనా సరే సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలతో అసభ్యకరమైన పదజాలంతో గ్రూపులలో ఫోస్టులు పెడితే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ ప్రభాకరావు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సోషల్ మీడియాలో వస్తున్న పోస్ట్ ల గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాట్సాప్ , ఫేస్బుక్ తదితర షోషల్ మీడియా యాప్ లలో అసభ్యకరమైన పదజాలాలతో వ్యక్తికరమైన దూషణలుతో ఇరు వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు సృష్టించి వాట్సప్ గ్రూఫ్ లలో మెసేజ్ లు ఫార్వర్డ్ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిదంగా వాట్సాప్‌లో పోస్ట్ పెట్టినవారే కాకుండా గ్రూప్ అడ్మిన్ కూడా ఈ కఠిన చర్యల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ నలుగురికీ ఉపాయిగపడే విధంగా పోస్టలు ఉండేలా చూసుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐ చౌదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**



ఈ నెల 10, 11 తేదీలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రజలకు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఎంపి కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 11 గంటలకు దర్శిలోని టిటిడి కల్యాణ మండపం శంఖుస్థాపన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మితో కలసి పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11వ తేదీ ఉదయం 7.30 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి నిర్వహించు పార్వతి పరమేశ్వరుల దర్బాల సేవ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఉదయం 9 గంటలకు ఒంగోలు సెయింట్ థెరిసా చర్చి ఎదురగా ఉన్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పుష్పమాలంకరణ గావిస్తారన్నారు. ఉదయం 11.30గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలు సంతపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి నిర్వహించే పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

## జాతీయ ప్రధాన కార్యదర్శి పీవీ సుందర్రామరాజు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 8)**

అఖిలభారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్రస్థాయి సదస్సు నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఏకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పివి సుందర్రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని మన రాష్ట్రంలో రైతులు పరిస్థితి చాలా ధైర్యంగా ఉందని రైతే రాజు అని చెప్పుకునే రాజకీయ నాయకులు రాజకీయ పార్టీలు రైతుల గురించి పట్టించుకోవడం లేదని ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదని, దలార్లు, మిల్లర్లు రేటుని నిర్ణయం స్థాయికి వచ్చారని వీటిని నివారించాల్సిన ప్రభుత్వాలు నిమ్మకు నేర్పినట్లు వ్యవహరిస్తున్నాయని ఆయన తెలిపారు. రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఏఐఏకే ఎస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా రైతన్న సమస్యలు తీరేవరకు పోరాటాల నిర్వహించాలని రైతులకు అండగా నిలవ నిలబడాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ జాతీయ మహాసభలు డిసెంబర్ 15,16, 17 తేదీల్లో పాట్నాలో జరుగుతాయన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com